క్లుప్తంగా

రైతుబజార్‌లో కూరగాయల ధరలు..

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో... రూపాయల్లో...) టమోటా 19. వంకాయ 23, బెండ 60, పచ్చిమిర్చి 50, కాకర 45, బీర 45, కాలిఫ్లవర్ 25, క్యాబేజీ 10, కారెట్ 15. దొండ 45, ఆలు 18, ఉల్లి 16, గోకర 45, దోస 28, సొర 13, పొట్ల 18, అరటి 10, చిక్కుడు 50, అర్వి 65, మునగ 45, చిలగడదుంప 38, బీట్ రూట్ 18, కీర 21, ఫ్రెంచ్ బీన్స్ 55, కాప్సికమ్ 47. మంగళవారం ఉదయం 9 గంటల వరకు ఈ ధరలు అమలులో ఉంటాయి.

నూతన కార్యవర్గం ఏర్పాటు


ప్రదీప్‌కుమార్

మన్సూరాబాద్: డివిజన్ పరిధిలోని శైలజాపురి రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. సోమవారం జరిగిన సర్వ సభ్య సమావేశంలో నూతన కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రదీప్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథ్, కోశాధికారిగా మార్కండేయను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఢిల్లీకి తరలిన వైఎస్సార్‌టీపీ నేతలు


మామిడి రాంచందర్ ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్తున్న నాయకులు

నాగోలు: కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై ఢిల్లీలోని జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వరకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వైఎస్ షర్మిల చేపట్టిన ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మామిడి రాంచందర్ అన్నారు. సోమవారం ఎల్బీనగర్ నుంచి పలువురు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులు రామిడి రాంచందర్ నేతృత్వంలో ఢిల్లీ తరలివెళ్లారు. పల్లె అజయ్ కుమార్, కోట్ల వాసుదేవ్, బొడ శ్రావణ్ తదితరులు ఢిల్లీ వెళ్లిన వారిలో ఉన్నారు.

గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధుల ఫైళ్లను కేంద్రానికి పంపండి


రాష్ట్ర వికలాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న చొక్కారావు

చాదర్‌ఘాట్: కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే డీడీఆర్ఎస్ నిధుల ఫైళ్లను త్వరగా కేంద్రానికి పంపాలని డ్వాబ్ సంస్థ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు అన్నారు. ఈ మేరకు సోమవారం వికలాంగుల సంక్షేమశాఖ డైరెక్టర్ శైలజను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రాంట్స్ రాక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే కేంద్రానికి రెకమెండ్ చేయాలని కోరారు. దీనిపై స్పందించిన డైరెక్టర్ మంగళవారం ఫైల్స్ పంపిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్వాబ్ సంస్థ ఏఓ మధుసూదన్‌రావు, ట్రెజరర్ పరమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లింగయ్యపై చర్యలు తీసుకోవాలి


ఎల్బీనగర్ డీసీపీ కార్యాలయం ఎదుట బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు

మన్సూరాబాద్: మహిళలను కించ పరిచే వ్యాఖ్యలు చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి అర్బన్‌జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కృష్ణవేణి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆమె మహిళా మోర్చా నాయకురాళ్లతో కలిసి ఎల్బీనగర్ డీసీపీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ బీజేపీ నాయకుల భార్యలపై ఎమ్మెల్యే లింగయ్య అనుచిత వ్యాఖ్యలు చేసి మహిళలను అవమానించాడని ఆరోపించారు. గతంలోనూ ఆయన ఇదే తరహా వ్యాఖ్యలు చేశాడన్నారు. ఎమ్మెల్యేపై చర్యలు తీసుకుని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో పద్మారెడ్డి, గీతారెడ్డి, మన్నెం అరుణ, చిల్కూరి మాధవి, పోరెడ్డి కవితారెడ్డి,చల్లా గీతా, జక్కా గీతారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం


సరూర్‌నగర్ స్టేడియంలో స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలిస్తున్న సీపీ చౌహాన్.

మలక్‌పేట: ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. జీహెచ్ఎంసీ సర్కిల్ -6, మలక్‌పేట పీఎస్ పరిధిలోని బ్రిలియంట్ గ్రామర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన 124 బూత్‌లో 85.19 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సజావుగా కొనసాగింది. ఈ బూత్‌లో 331 మంది ఓటర్లు ఉండగా 85 మంది పురుషులు, 197 మంది మహిళలు మొత్తం 282 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సౌత్‌ఈస్ట్ డీసీపీ చెన్నూరి రూపేష్, మలక్‌పేట ఏసీపీ శ్యామ్‌సుందర్, ఇన్‌స్పెక్టర్ కనపరాజు శ్రీనివాస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. స్వంతంత్ర అభ్యర్థులు బి. భుజంగరావు, కాటేపల్లి జనార్దన్‌రెడ్డి వేర్వేరుగా పోలింగ్ బూత్‌ను సందర్శించి పోలింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సీపీ

నాగోలు: టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సోమవారం రాచకొండ కమిషనరేట్ పరిధిలోని కొత్తపేట విక్టోరియా మెమోరియల్, మీర్ పేట ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాట్లను రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ స్వయంగా పరిశీలించారు. సరూర్‌నగర్ స్టేడియంలో కౌంటింగ్ రూమ్, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఎన్నికల సిబ్బందికి సహకరిస్తూ ఎన్నికల ప్రక్రియను సజావుగా సాగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ, ఏసీపీ శ్రీధర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అంజి రెడ్డి, హయత్‌నగర్ సర్కిల్ డీసీ మారుతి దివాకర్ తదితరులు ఉన్నారు..


కొత్తపేట సంస్కృతి స్కూల్ పోలింగ్ బూత్ వద్ద..


దివ్యాంగురాలిని వీల్‌చైర్‌లో తీసుకెళ్తున్న సిబ్బంది

సరూర్‌నగర్ స్టేడియంలో భారీ భద్రత...

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో స్ట్రాంగ్ రూమ్‌లో ఉంచిన బ్యాలెట్ బాక్స్‌లకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ తెలిపారు. భద్రతా ఏర్పాట్లను సోమవారం సాయంత్రం డీసీపీ పరిశీలించారు.

నిరుపేద యువతులకు అండగా ఉప్పల ఫౌండేషన్


పుస్తె, మెట్టెలు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: నిరుపేద కుటుంబాలకు చెందిన యువతుల పెళ్లిళ్లకు ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 25 ఏళ్లుగా పుస్తె, మెట్టెలు, చీరె, గాజులు అందజేస్తున్నట్లు ఉప్పల ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదుగురు నిరుపేద యువతుల పెళ్లిళ్లకు మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులు అందజేశారు. కర్ణాటక, బీదర్‌కు చెందిన శిల్ప, సిరిసిల్లకు చెందిన గిద్దల అఖిల, హైదరాబాద్‌కు చెందిన మరో యువతి, తట్టి అన్నారానికి చెందిన ప్రీతి, కామారెడ్డికి చెందిన తేజలకు నాగోల్‌లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస్ గుప్తా కుమారుడు ఉప్పల సాయి తేజ వాటిని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు వారికి కూడా ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ పథకాలను నిరుపేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పెళ్లి కుమార్తెలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చిత్రా లే ఔట్ సంక్షేమ సంఘం ఎన్నిక


నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ చిత్రా లే ఔట్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో పెండ్యాల నగేష్ ప్యానల్ ఘన విజయం సాధించింది. ఆదివారం జరిగిన ఎన్నికల్లో నగేష్ ప్యానల్, కాశీనాథ్‌రెడ్డి ప్యానల్‌పై భారీ మెజారిటీతో గెలుపొందింది. అధ్యక్షుడిగా పెండ్యాల నగేష్, ప్రధాన కార్యదర్శిగా గోదా కృష్ణరెడ్డి, కోశాధికారిగా రామిని సద్గుణ ఎన్నికయ్యారు. సోమవారం కాలనీలో ఏర్పాటు సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడు పెండ్యాల నగేష్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

చాదర్‌ఘాట్: వేసవి కాలం, అందులోనూ మిర్చిహమాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మార్కెట్‌శాఖ అడిషనల్ సెక్రటరీ రవికుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం మలక్‌పేటలోని మిర్చియార్డు, ఉల్లియార్డును ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, మార్కెట్ యార్డులో దాదాపు 500 మంది హమాలీలు, చాట్ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేసి వారికి వేసవి నుంచి ఉపశమనం కలిగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ గ్రేడ్-3 అధికారి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు


శాంతినికేతన్ మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న లక్ష్మీప్రసన్న


దిల్‌సుఖ్‌నగర్ కనకదుర్గ ఆలయం వద్ద కొబ్బరికాయలు కొడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చైతన్యపురి: భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎల్బీనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ దిల్‌సుఖ్‌నగర్ కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, 101 కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహిచారు. శానిటేషన్ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బూరుగు తులసీదాస్, నాయకులు పవన్, శ్రీనివాస్‌యాదవ్, గట్టు శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, పోచిరెడ్డి,, రమణారెడ్డి, సురేందర్, విజయరంగా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం

వనస్థలిపురం: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో సోమవారం వనస్థలిపురం గౌతమినగర్‌లోని శాంతి నికేతన్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం చేశారు. వెంకటస్వామి యాదవ్, లింగారెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, సురేందర్, సరస్వతి, ప్రశాంత్‌గౌడ్, పారంద స్వామి, పద్మ, ప్రవీణ్‌గౌడ్, రంజిత్‌గౌడ్, మనీష్‌గౌడ్ పాల్గొన్నారు.

కిన్నెర మొగులయ్యకు ఘన సన్మానం



మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ జనప్రియ మహానగర్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమానికి పద్మశ్రీ, 12 మెట్ల కిన్నెర కళాకారుడు దర్శనం మొగులయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను కాలనీవాసి వారణాసి సుధాకర్‌చారి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్‌చారి మాట్లాడుతూ.. వారసత్వంగా వస్తున్న కళకు పట్టం కట్టి అసమాన్య స్థాయికి ఎదిగి భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అవార్డు అందుకోవడం మొగులయ్య స్ఫూర్తివంతమైన జీవితానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సన్మానం



చైతన్యపురి: కాచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కాచం సుష్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసవాలు చేసే మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం కాంచ సుష్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీల సంఖ్య ఘనసీయంగా పెరిగిందన్నారు. పూర్వం గ్రామీణ ప్రాంతాల్లో కొందరు మహిళలు ప్రసవాలు చేయడంలో కీలక పాత్ర పోషించేవారన్నారు. వారే ప్రథమ వైద్యులుగా వ్యవహరించేవారన్నారు. గర్భిణిలు మూడు నెలల వరకు వారి సంరక్షణలోనే ఉండేవారని గుర్తు చేశారు. అలాంటి వారిని సత్కరించటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మల్లేష్‌నాయి, చందర్‌నాయి. కాచం ఫౌండేషన్ సభ్యులు సాయి, లోకేష్, ఠాకూర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొల్లమాంబ జయంతి

సాక్షి, సిటీబ్యూరో: ఎల్బీ నగర్ జోన్ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి రామాయణాన్ని తెలుగులో అనువదించిన తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్, కొత్తపేట కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, నాయికోటి పవన్ కుమార్, కుమ్మర సంఘం గౌరవ అధ్యక్షుడు తీగుళ్ల యాదగిరి, అధ్యక్షుడు తీగుళ్ల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి సిరసవాడ అంజయ్య, నాయకులు శివప్రసాద్, సూర్యానారాయణ, చంద్రశేఖర్, శ్రీనివాస్, బాలరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



సాయిరెడ్డిగూడలో 'కంటి వెలుగు'

కందుకూరు: మండల పరిధిలోని సాయిరెడ్డిగూడలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజితయాదయ్య, సీహెచ్ఓ రవీందర్, వార్డు సభ్యులు శ్రీశైలం, ఎడ్ల లక్ష్మయ్య, గౌరైంకల రామకృష్ణ, కంద శివరాణి, ఎమ్మార్పీఎస్ నాయకుడు కంద పెద్ద నరసింహ, సౌమ్య, రవీందర్, మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి పంతునాయక్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోల్ మోడల్‌గా ఎల్బీనగర్


కాస్మోపాలిటన్ కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీకర్ సెక్షన్‌కాలనీ, కాస్మోపాలిటన్ కాలనీ, అమ్మదయ కాలనీ, రాగాల ఎన్‌క్లేవ్, వివేకానందనగర్ కాలనీలో సోమవారం మార్నింగ్‌వాక్ నిర్వహించిన ఆయన ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాస్మోపాలిటన్ పార్క్‌కు మరో వైపు గేటును ఏర్పాటు చేసేందుకు ఇరు కాలనీవాసులతో మరోసారి చర్చించనున్నట్లు తెలిపారు. నీటిని వృథా చేయవద్దని వీకర్ సెక్షన్ కాలనీవాసులకు సూచించారు. మన్సూరాబాద్ పెద్దచెరువు అమ్మదయ ప్రాంతంవైపు చిన్నగేటును ఏర్పాటు చేయిస్తానన్నారు. రాగాల ఎన్‌క్లేవ్‌లోని రోడ్డు మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. వివేకానందనగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి,అశోక్‌యాదవ్, జగదీష్‌గౌడ్, రాంకోటి, భాస్కర్‌రెడ్డి, రమేష్, శ్రీధర్, వెంకన్న, ఆయా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్య నుంచి విముక్తి కల్పించండి


శ్రావణశ్రీ ఎన్‌క్లేవ్ కాలనీలో పొంగుతున్న డ్రైనేజీ

నాగోలు: బండ్లగూడ శ్రావణశ్రీ ఎన్‌క్లేవ్ కాలనీలో చాలా రోజులుగా డ్రైనేజీ పొంగి మురుగునీరు ఏరులా పారుతున్నా జీహెచ్ఎంసీ అధికారులు, జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇతర ప్రాంతాలను నంచి వచ్చే డ్రైనేజీ నీరు కాలనీ వద్ద నిలిచిపోతుండటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పలుమార్లు జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో కాలనీ జలమయమవుతోందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

సేవా భావాన్ని అలవర్చుకోవాలి


ట్రై సైకిల్ అందజేస్తున్న దేప భాస్కర్‌రెడ్డి, చిలుక ఉపేందర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఆర్‌కేపురం డివిజన్‌లో వాసవీ కాలనీలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌కేపురం డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు గజమాలతో ఉపేందర్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చిలుక నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



చాదర్‌ఘాట్: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితా నాయక్, అడిషనల్ డైరెక్టర్ రవికుమార్, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు దేవర రాజేశ్వర్ అన్నారు. మలక్‌పేట మార్కెట్ అసోసియేషన్ హాల్‌లో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రిట్రేడర్స్, భాగ్యనగర్ అయ్యప్పస్వామి సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణకు వైద్యశిబిరాలు దోహదపడుతాయన్నారు. ఈ సందర్భంగా వ్యాపారులు, హమాలీలు, చాట్ కార్మికులు, గుమాస్తాలు తదితరులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రఘునాథరెడ్డి, రాజేశ్వరరావు, వనం సురేందర్, రవీందర్‌రెడ్డి, సంతోష్‌కుమార్, శ్రీనివాస్‌బాబా, అశోక్‌కుమార్ గుప్తా, రాధాకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి ఘనత ఆమెదే..

- మంత్రిపై దుష్ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోం
- బహిరంగ చర్చకు రావాలని బీజేపీ నాయకులకు సవాల్

మహేశ్వరం: మండల పరిధిలో మంత్రి సబితారెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చకు రావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్ బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు. మంగళవారం అంబేడ్కర్ చౌరస్తాలో చర్చకు మేం సిద్ధమన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రి ప్రత్యేక చొరవతో నియోజకవర్గ పరిధిలో జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో, మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్, ఎస్టీ గురుకుల హాస్టల్, డైట్ కళాశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఐటీఐ కళాశాలల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. నూతన తహసీల్దార్ భవనం, 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రి భవనం, సహకార బ్యాంకు నూతన భవనం, కోర్టు భవనంతో పాటు పలు కార్యాలయాల ఏర్పాటుకు మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని మంజూరు చేయించారన్నారు.

ఇబ్బందులు తెలుసుకునేందుకే పాదయాత్ర


అల్మాస్‌గూడలో పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

- డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి
- పాదయాత్రలో పాల్గొన్న గోవా నేతలు

బడంగ్‌పేట్: ప్రజల ఇబ్బందులు తెలుసుకునేందుకే హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహిస్తున్నామని డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని చేపట్టిన ఈ యాత్ర మూడో రోజు అల్మాస్‌గూడకు చేరుకుంది. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ పారిజాత, దేప భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ యాత్రలో సోమవారం గోవా మాజీ పీసీసీ అధ్యక్షుడు, జోడో యాత్ర ఇన్‌చార్జి అమిత్ పత్కర్, పీసీసీ ఉపాధ్యక్షుడు జగదీశ్, బాసిత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. తొమ్మిదేళ్లుగా బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నాయని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టడం ఖాయమన్నారు. పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, విద్యుత్, బస్ చార్జీలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరిని పలకరించినా ఇవే ఇబ్బందులు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే వంట గ్యాస్‌ను రూ.500కే అందజేస్తామన్నారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఇన్‌చార్జి నవారు మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ మహేశ్వరం అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు పి.సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, బాలు నాయక్, జిల్లా కార్యదర్శి బంగారు బాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, బంగారు సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు అమృతనాయుడు, యూత్ అధ్యక్షుడు సుభాన్‌యాదవ్, బోయపల్లి వెంకట్‌రెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, దిండు శ్రీను, ఏదుళ్ల ప్రతాప్‌రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.